
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.3 । కనిష్ఠం 16.4

నిజామాబాద్
జిల్లా వార్తలు
శనివారం 4 జనవరి 2025

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నేడు క్విజ్ పోటీలు

సుభాష్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఉదయం 9గంటల నుంచి క్విజ్ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 70 పాఠశాలల నుంచి 550 మంది విద్యార్థులు ఈ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.


సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన
మహనీయురాలు సావిత్రీబాయి

- అదనపు కలెక్టర్ అంకిత్
- కలెక్టరేట్‌లో ఘనంగా

సావిత్రీబాయి పూలే జయంతి

నిజామాబాద్ అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సామాజిక సంస్కర్త సావిత్రీబాయి పూలే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కలెక్టరేట్ సముదాయంలో పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోను తన భర్త జ్యోతిబా పూలే ప్రోత్సాహంతో సావిత్రీబాయి పూలే చదువు నేర్చుకొని ఉపాధ్యాయురాలు అయ్యారని కొనియాడారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రీ బాయి సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని తద్వారా ఆధునిక భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తిగడించారని అన్నారు. అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సావిత్రీబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుంచి ఆమె జయంతిని పురస్కరించుకొని ప్రతియేటా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన సాలూరా ఎంఈవో మంజూష, వేల్పూర్ ఎంఈవో రేణుక, సుద్దపల్లి గిరిజ న ఆశ్రమ పాఠ శాల పీడీ సంధ్యారాణి, నాగారం ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన హలీబా బేగం, బాల్కొండ జ్యోతి బాపూలే పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమాదేవి, జూనియర్ లెక్చరర్ నూరినిస్సా బేగం, జాతీయ అవార్డు గ్రహీత విజయ లక్ష్మి, రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన స్వరూపలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి స్రవంతి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డీఎం అండ్‌హెచ్‌వో రాజశ్రీ, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



ముచ్కూర్ పీహెచ్‌సీలో సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై పట్టింపేదీ?

ఆంధ్రజ్యోతి విజిట్

- జిల్లాలో ఇష్టారాజ్యంగా పీహెచ్‌సీల నిర్వహణ
- సమయపాలన పాటించని సిబ్బంది
- పలు ఆసుపత్రుల్లో వేధిస్తున్న వైద్యుల కొరత
- పూర్తిస్థాయిలో రోగులకు అందని వైద్య సేవలు
- అత్యవసర సేవల కోసం జిల్లా కేంద్రాన్ని ఆశ్రయిస్తున్న వైనం
- జిల్లాలోని మండలాల పరిధిలో 27, మున్సిపాలిటీల పరిధిలో 10 పీహెచ్‌సీలు
- 'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో బయటపడిన పలు విషయాలు

నిజామాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)/ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టింపు లేకుండా పోయింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఆస్పత్రి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పీహెచ్‌సీ (ప్రైమరీ హెల్త్ సెంటర్)లలో సమయ పాలన లేదు. భవనాలు ఉన్నా.. పూర్తిస్థాయి వసతులు లేవు. కీలకమైన పీహెచ్‌సీలలో సిబ్బంది భర్తీ లేదు. ఉన్న సిబ్బందినే పలు ఆసుపత్రులకు డిప్యూటేషన్‌పై పంపించడంతో రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని పీహెచ్‌సీలలో పూర్తిస్థాయి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఉన్నా.. టెక్నీషియన్స్ లేకపోవడం వల్ల పరీక్షలు నిర్వహించడం లేదు. వైద్యులు, నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్ట్‌తో పాటు ఇతర సిబ్బంది భర్తీ లేకపోవడం వల్ల ఉన్న వారిపైనే భారం పడుతోంది. కొన్ని పీహెచ్‌సీలలో వైద్యులు లేకపోవడం వల్ల డిప్యూటేషన్‌పైనే నియమిస్తున్నారు. పనివేళలు పాటించకపోవడం వల్ల ఆసుపత్రికి వస్తున్న రోగులు అత్యవసరం కోసం డివిజన్, జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు వచ్చి చికిత్స పొందుతున్నారు. జిల్లాలోని మండలాల పరిధిలోని పీహెచ్‌సీలలో అందుతున్న సేవలపై 'ఆంధ్రజ్యోతి' నెట్‌వర్క్ బృందం శుక్రవారం నిర్వహించిన విజిట్‌లో పలు విషయాలు బయటపడ్డాయి.

సమయపాలన పాటించని సబ్బంది

జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో 27 పీహెచ్‌సీలు ఉండగా మున్సిపాలిటీల పరిధిలో 10 అర్బన్ పీహెచ్‌సీలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని పీహెచ్‌సీలకు కొన్నింటికి పాత భవనాలు ఉండగా, మరికొన్నింటికి కొత్త భవనాలు ఉన్నాయి. కాగా, కొన్ని పీహెచ్‌సీల పరిధిలో నామమాత్రం సేవలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని పీహెచ్‌సీల పరిధిలో దీర్ఘకాలిక వ్యాధులకు సేవలు అందడం లేదు. సిబ్బంది 8 గంటల పాటు వైద్య సేవలు అందించాల్సి ఉండగా వైద్యులు, కొంత మంది సిబ్బంది కొన్ని గంటల పాటే వైద్య సేవలను అందిస్తున్నారు. జిల్లాలోని పీహెచ్‌సీల పరిధిలో 9గంటల నుంచి వైద్య సేవలు అందించాల్సి ఉండగా సిబ్బందితో పాటు వైద్యులు 9 నుంచి 11 గంటల మధ్య వచ్చి రోగులను చూస్తున్నారు. పలు పీహెచ్‌సీల పరిధిలో పరీక్షలకు సంబంధించి పరికరాలు ఉన్నా ల్యాబ్ టెక్నీషియన్‌లతో పాటు ఇతర సిబ్బంది లేకపోవడం వల్ల సేవలు అందడం లేదు. మెజార్టీ పీహెచ్‌సీల పరిధిలో డెలివరీలు చేయడం లేదు. మండల, డివిజన్ పరిధిలోని ఆసుపత్రులకు పంపిస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్‌లతో పాటు హెల్త్ ఎడ్యుకేటెడ్, ఇతర పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. ప్రభుత్వం ఆసుపత్రుల నిర్వహణ కోసం నిధులను విడుదల చేస్తున్నా పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం వల్ల ఈ సమస్యలు ఎదురవుతున్నాయి.

పీహెచ్‌సీల పరిధిలో రోగుల తాకిడి

అన్ని పీహెచ్‌సీల పరిధిలో రోగులు మాత్రం ఎక్కువగానే వస్తున్నారు. కొన్ని పీహెచ్‌సీల పరిధిలో ప్రతిరోజూ 20 నుంచి 50 మంది వస్తుండగా మరికొన్ని పీహెచ్‌సీల పరిధిలో 50 నుంచి 100 మంది వరకు వస్తున్నారు. అన్ని పిహెచ్‌సీల పరిధిలో కుక్కకాటుకు, పాము కాటుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచారు. కొన్ని రకాల మందుల కొరత ఉంది.

ఏర్గట్ల పీహెచ్‌సీ పరిధిలో ఖాళీలు

జిల్లాలోని ఏర్గట్ల పీహెచ్‌సీ పరిధిలో పోస్టులు ఖాళీలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో వైద్యులను కూడా డిప్యూటేషన్‌పై నియమించారు. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్‌తో పాటు ఇతర

మిగతా 8వ పేజీలో...

ముడుపు విప్పడానికి ఏర్గట్లకు రావాలి

- సీఎంను కోరిన బాల్కొండ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్


సీఎం రేవంత్ రెడ్డితో ముత్యాల సునీల్ కుమార్, శివకుమార్

ఏర్గట్ల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఏర్గట్ల గ్రామస్థులు కట్టిన ముడుపును విప్పడానికి రావాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్ సీఎంను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 'హాత్‌సే హాత్ జోడో' యాత్రలో భాగంగా ఏర్గట్ల మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్‌కు వచ్చినప్పుడు రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో గ్రామస్థులు ముడుపు కట్టించారని, ఆ ముడుపును విప్పడానికి సీఎం హోదాలో ఏర్గట్లకు వస్తామన్న విషయాన్ని ముత్యాల సునిల్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి గుర్తుచేశారు. కాగా, ఈ విషయం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టిలో ఉందని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఇందులో నాయకులు మునిమాణిక్యం అజయ్ ఉన్నారు.



పోలీసులు ప్రజాసేవకు అంకితం కావాలి

- శాంతి భద్రతల పట్ల ప్రత్యేక చొరవ చూపాలి
- విధి నిర్వహణలో ప్రలోభాలకు లొంగవద్దు
- 2024 దీక్షాంత్ పరేడ్‌లో ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

7

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తోంది

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్


మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిధుల విడుదలను ఆపేసి అభివృద్ధికి అడ్డుగా నిలుస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కొడంగల్‌కు ఇచ్చిన నిధుల్లో 25శాతం నిధులు నిజామాబాద్ నగరానికి తెచ్చినా... కాంగ్రెస్ నాయకులకు బహిరంగంగా సన్మానం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అవాస్తవ ప్రచారం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గానికి రావాల్సిన టీయూఎఫ్ఐడీసీ ఫండ్ రూ.60కోట్లు గత ప్రభుత్వం హయాంలో డివిజన్‌కు కోటి రూపాయలను మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిధులను ఆపివేసి అభివృద్ధికి అడ్డుగా నిలిచించి వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న 60కోట్ల బకాయిలను విడుదల చేయాలని ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతే జిల్లాకు రావాల్సిన ఫండ్ హక్కుగా కొట్లాడి తేవడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన జీవో కాపీని చూపించారు. కాంగ్రెస్ నాయకులు ఏదో నూతన సంవత్సరానికి బహుమతిగా ఇచ్చామంటూ మతిలేనట్లుగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. స్పెషల్ ఫండ్ పేరుతో వచ్చిన 10కోట్లు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి చేతిలో పెడితే దానికి లెక్క పత్రం లేదని అన్నారు. ఎక్కడ అభివృద్ధి పనులకు ఖర్చు చేశారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసే కమీషన్ల దోపిడీకి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను మంజూరీకి కమీషన్లు అడుగుతున్నారని అన్నారు. ఇందూరు జిల్లాలో పేరుకే కాంగ్రెస్ నాయకులు పెద్ద పదవుల్లో ఉన్నారని జిల్లా అభివృద్ధికి తెచ్చిన నిధులు శూన్యమన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి సీపీ

నేరాల నియంత్రణకు
సిబ్బంది కృషి చేయాలి

- ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

ఖిల్లా, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): పోలీసు కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ అన్నారు. నూతన ఏడాదిలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఏసీపీలు, సీఐలు, ఎస్సైలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నూతన ఏడాదిలో నేరాల నియంత్రణకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి సమాచారాన్నయినా ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రధానంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి సారించాలన్నారు. కోర్టు కేసుల విషయంలో త్వరితగతిన స్పందించాలని సూచించారు. పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్ఠపర్చాలని, నిఘా వ్యవస్థను ముమ్మరం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్(అడ్మిన్) జి.బస్వారెడ్డి, ప్రొబేషనరి ఐపీఎస్ సాయికిరణ్ పత్తిపాక, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీయూ కార్యాలయం ముట్టడి

- నూతన హాస్టల్ గదులు నిర్మించాలి
- డిపార్టుమెంట్‌లో ల్యాబ్‌లను మెరుగుపర్చాలి
- సరిపోయేలా ఆడిటోరియం నిర్మించాలి
- టీయూ వీసీతో విద్యార్థుల వాగ్వాదం

7





ఫటా..ఫట్...

మెనూ ప్రకారం భోజనం

● సురేందర్, పోచంపాడ్ బాలుర రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,



ప్రశ్న:వచ్చే విద్యాసంవత్సరా నికి మీ పాఠశాలలో ఎన్ని సీట్లు భర్తీ చేయనున్నారు?

జవాబు : ఐదోతరగతి విద్యా ర్థు ల సీట్లు 80, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం 80సీట్లు భర్తీ చేయనున్నాం.

ప్రశ్న: ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

జవాబు : మా పాఠశాలలో 640మంది విద్యార్థులు ఉన్నారు.

ప్రశ్న: మెనూ ప్రకారం భోజనం వండుతున్నారా?

జవాబు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మెనూ ప్రకారం భోజనం వండుతున్నాం. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేస్తున్నాం.

ప్రశ్న: ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు ?

జవాబు : ఈ గురుకుల పాఠశాలలో 23 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రశ్న: గురుకుల విద్యార్థులకు క్రీడలపై ఎలాంటి శ్రద్ధ చూపిస్తున్నారు ?

జవాబు : మా పాఠశాల విద్యార్థుల క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు ఇప్పటికీ జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని ఇటీవల సీఎం కప్ కూడా సెలక్ట్ కావడం జరిగింది.

ప్రశ్న:పదోతరగతి విద్యార్థుల కోసం పరీక్షలకు ఎలా సిద్ధం చేస్తున్నారు?

జవాబు : డిసెంబర్ మొదటి వారం నుంచి పదోతరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న:తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యా ర్థులు ఎంత మంది ఉన్నారు?

జవాబు : రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో చదువుకునే పిల్లలరు అందరు ఇంగ్లీష్ మీడియమే తెలుగు మీడియం పిల్లలు లేరు.

ప్రశ్న: గురుకుల పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా?

జవాబు : పాఠశాలలో సమస్య అంటే విద్యార్థులు పడుకోవడానికి గదుల కొరత ఉంది. ఈ ఒక్క సమస్య తీరితే విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉండదు.

(ఆంధ్రజ్యోతి, మెండోర)

మంత్రి తుమ్మలను కలిసిన రాష్ట్ర సీడ్ డైరెక్టర్



మురళీని అభినందిస్తున్న మంత్రి

మోర్తాడ్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగే శ్వర్‌రావును శుక్రవారం నూతనంగా నియామకమైన రాష్ట్ర సీడ్ సర్టిఫికేషన్ సంస్థ డైరెక్టర్ రొక్కం మురళీ కలిసి మంత్రిని సన్మానించారు. విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మర్యా దపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని వినతి

కోటగిరి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రంలో విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు భజరంగ్ హన్మాండ్లు డిమాండ్ చేశారు. పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఈ విషయమై వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగనాథ్, శంకర్, అశోక్, సాయిలు, గంగాధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆవు తోకను కోసిన గుర్తు తెలియని వ్యక్తులు

రుద్రూరు, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రుద్రూరులోని అంబంలో బుడిగెల లక్ష్మి అనే మహిళకు చెందిన ఆవు తోకను గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆవు తోకను కోసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన అధికారులు



ప్యాకెట్లను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

నిజాంసాగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్, కస్తూర్బా విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా అధికారి, నిజాంసాగర్ మండల ప్రత్యేక అధికారి శ్రీపతి తనిఖీ చేశారు. అచ్చంపేట సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో స్టోర్ రూమ్ టుటర్ల హాజరుపట్టికను పరిశీలించారు. హాస్టల్లో ఎంతమంది విద్యాభ్యాసం చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారంగా భోజనాన్ని అందించాలని సూచించారు. ట్యూటర్లు సాయంత్రం సమయంలో విద్యాభ్యాసాన్ని తరగతుల వారీగా బోధించాలన్నారు. కస్తూర్బా విద్యాలయంలో బాలికలకు అందిం చే స్నాక్స్‌ను పరిశీలించారు. విద్యాలయ బోధన, బోధ నేతర సిబ్బంది నిరవధిక సమ్మె ఇన్‌చార్జి ఎంపీడీవో గంగాధర్ ఉన్నారు.

రైతులకు మార్కెట్ యార్డులో సౌకర్యాలు కల్పిస్తాం

మద్నూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్ మార్కెట్ యార్డులో దూర ప్రాంతాల నుంచి వస్తున్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మద్నూర్ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వారికి న్యాయం చేసే విధంగా కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

మద్నూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు, ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ఏఎంవీఐ రజిని అన్నారు. జాతీయ రహదారి మహోత్సవంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని వాసవీ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డుప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉమాకాంత్, డైరెక్టర్ శశికాంత్, ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

ఎల్లారెడ్డి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నెప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న రికార్డులను తనిఖీ చేసి ఆవరణాన్ని పరిశీలించి వంటగదిలో ఉన్న వంట సరుకులను పరిశీలించారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



ఇస్సాపల్లిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో

ఆర్మూర్‌రూరల్, జనవరి3 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణరెడ్డి, చిన్నయ్య, జగదీష్, కృష్ణచైతన్య, రాజేష్, పుష్ప, అనసూయ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మహిళలను విద్యకు దూరంగా ఉంచిన రోజుల్లో ప్రత్యేక పాఠశాలు ఏర్పటుచేసి మహిళలకు విద్యానేర్పించిన తొలిమహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబా పూలే అని కమ్మర్‌పల్లి మండల విద్యాధికారి ఎన్ ఆంధ్రయ్య కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుస కృష్ణకుమార్, కార్యదర్శి నర్సయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కోటగిరి: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ ప్రాంగణంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, దినేష్, శ్రీకాంత్, నితిన్, నవీన్, ప్రవీణ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

మోస్రా: మండలంలో చందూర్, మోస్రా మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ముప్కాల్: అణగారినవర్గాల ఆశయసాధనకు కృషి చేసిన వీరవనిత సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను శుక్రవారం ముప్కాల్, బాల్కొండ మం డలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వేల్పూర్:మండలంలోని ఆయా పాఠశాలల్లో శుక్ర వారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఉపా ధ్యాయులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గుర్రాల సరోజనమ్మ అన్నారు. శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ క్యాలెండర్‌తో పాటు డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే.రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్.మదన్ మోహన్, బోధన్ డివిజన్ అధ్యక్షులు కృష్ణారావు, గౌరవ అధ్యక్షురాలు గుర్రాల సరోజనమ్మ పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలంలోని పలు పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో దేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం మండలంలోని పాలెం, తిమ్మాపూర్, మోర్తాడ్ ప్రభుత్వ పాఠశాలల్లో, మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ పాల్గొని ఘనంగా నిర్వహించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలల్లో శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జక్రాన్‌పల్లిలోని మండల విద్యావనరుల కేంద్రంలో మహిళ ఉపాధ్యాయులను ఎంఈవో శ్రీనివాస్ శాలువతో ఘనంగా సన్మానించారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, ప్రధానకార్యదర్శి పొల్కం వేణు, పులి యుగంధర్, మిర్యాల్‌కర్ కిరణ్, కలిగోట ప్రశాంత్, ఉదయ్‌గౌడ్, పీర్‌షింగ్‌నాయక్, దేవేందర్, గోపి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


పెర్కిట్: ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ ఇ.రాజ్‌కుమార్ మాట్లాడారు. పట్టణంలోని ఆత్రేయ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని విద్యార్థినిలు ఉపాధ్యాయునిలుగా మారి తోటి విద్యార్థులకు పాఠలు బోధించారు.

మెండోర: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని బుస్సాపూర్ పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌కుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సుమలత, అకాడమిక్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుదర్శన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెగడాపల్లిలో దారుణం

● భూవివాదంలో కేజ్‌వీల్స్ ట్రాక్టర్ ఎక్కించిన బంధువు



విచారణ చేపడుతున్న పోలీసులు
బాధితుడు బబ్లు(ఫైల్ ఫోటో)

బోధన్‌రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : చిన్నపాటి వివాదం సమీప బంధువులైన అన్నదమ్ముల మధ్య తీవ్ర గొడవకు దారి తీసింది. దీంతో బబ్లు అనే వ్యక్తిపై అతని సమీప బంధువైన లింగం ఏకంగా కేజీవీల్స్ ట్రాక్టర్ ఎక్కించడంతో.. అతనికి తీవ్ర గాయాలైన ఘటన నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జిల్లాలోని బోధన్ మండలం పెగడాపల్లి గ్రామానికి చెందిన బబ్లు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుంటాడు. అదే గ్రామానికి చెందిన లింగం ఇతనికి వరుసకు సోదరుడు అవుతాడు. వీరిద్దరికి గ్రామ శివారులో పక్కపక్కనే వ్యవసాయ భూములు ఉన్నాయి. బబ్లు తన పంట పొలంలో గురువారం ఉదయం నాటు వేశాడు. శుక్రవారం లింగం తన పొలం వద్దకు కేజీవీల్స్ ట్రాక్టర్‌తో వెళ్లాడు. అయితే బబ్లు తన పంటపొలంలో గురువారమే నాటు వేశానని.. ట్రాక్టర్ వేగంగా వెళ్లడంతో మట్టి బెడ్డలు వచ్చి పడుతున్నాయని తెలిపాడు. మెల్లిగా వెళ్లాలని లింగంను బబ్లు కోరాడు. దీంతో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి.. అది కాస్త తీవ్ర ఘర్షణకు దారి తీసింది. దీంతో లింగం కోపోద్రిక్తుడై బబ్లుపైకి ఏకంగా కేజీవీల్స్ ట్రాక్టర్‌ను ఎక్కించాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన బబ్లు.. బురదలో చిక్కుకొని విలవిల్లాడిపోయాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బబ్లును పొలంలో నుంచి బయటకు తీసుకువచ్చి 108వాహనంలో నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది. కాగా.. బాధితుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు.

పోచంపల్లిలో భూములను పరిశీలించిన తహసీల్దార్

వేల్పూర్, జనవరి3(ఆంధ్రజ్యోతి): పోచంపల్లి గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని వీడీసీసభ్యులు చేసిన ఫిర్యాదుపై వేల్పూర్ తహసీల్దార్ సంతోష్, ఆర్ఐ గోపాల్ పోచంపాడ్ గ్రామానికి చేరుకొని భూములను పరిశీలించారు. ప్రభుత్వ భూములను వీడీసీసభ్యులు తహసీల్దార్‌కు చూపించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు.

డివైడర్‌లపై కోనోకార్పస్ మొక్కల తొలగింపు

పెర్కిట్, జనవరి3(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని డివైడర్‌లపై నాటిన కోనోకార్పస్ మొక్కలు శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. కోనోకార్పస్ మొక్కల వల్ల భూగర్భజలాలు తగ్గి ఏలాంటి ఉపయోగకరంగా లేవని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పరని, ఇటీవల గత నెలలో ఆంధ్రజ్యోతిలో ఆక్సిజన్ మొక్కలే ముద్దు కోనోకార్పస్ వద్దు అన్న కథనం ప్రచురితమైంది. దీంతో పట్టణంలోని రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ మొక్కలను తొలగిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు.



ఆచూకీ లభించిన విద్యార్థులతో కుటుంబసభ్యులు

ముగ్గురు విద్యార్థినులు లభ్యం

● ఒక్కరోజులోనే విద్యార్థినులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

నవీపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ జిల్లాలో ముగ్గురు పదో తరగతి విద్యార్థినులు గురువారం ఉదయం అదృశ్యమై శుక్రవారం సాయంత్రం లభించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల కఠోర శ్రమ, ప్రత్యేక బృందాల తనిఖీలు.. వెరసి ముగ్గురు బాలికల ఆచూకీని కనుగొన్న పోలీసులు శుక్రవారం రాత్రి వారిని తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే..జిల్లాలోని నవీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కొండపల్లి శిరీష, వేదం వరలక్ష్మి, గడ్డం రవళికలు గురువారం అదృశ్యమయ్యారు. ఈ నెల 2వ తేదీన ఇంటి నుంచి పాఠశాలకు వెళ్తున్నామని చెప్పిన వీరంతా స్కూల్‌కు వెళ్లలేదు. సాయంత్రానికి తమ పిల్లలు ఇంటికి రాలేదని తల్లిదండ్రులు పాఠశాలలో ఆరా తీయడంతో.. విషయం బయటకు పొక్కింది. దీంతో ఏం జరిగిందోనన్న టెన్షన్‌తో విద్యార్థినుల అదృశ్యంపై తల్లిదండ్రులు నవీపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్సై వినయ్ తన పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం రాత్రి నిజామాబాద్ బస్టాండ్‌లో కొండపల్లి శిరీష పోలీసులకు దొరికింది. వెంటనే బాలిక క్షేమ సమాచారాలు అడిగి.. తోటి బాలికలు ఎక్కడికి వెళ్లారని ఆరా తీశారు. తన ఇద్దరు స్నేహితులు జగిత్యాల బస్సు ఎక్కి వెళ్లారని శిరీష ఇవ్వడంతో.. పోలీసులు ఇతర జిల్లాల బస్టాండ్‌లలోనూ గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు వేములవాడ బస్టాండ్‌లో వరలక్ష్మి, రవళిక ఆచూకీని కనుగొన్నారు. ఆ తర్వాత వారిద్దరినీ పోలీసులు నిజామాబాద్ జిల్లాకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎక్కడికి వెళ్లారు !? ఎందుకు వెళ్లారు !? అన్న కారణాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. దీంతో స్పందించిన విద్యార్థులు.. బస్సులో ఎటైనా వెళ్లొద్దామన్న ఉద్దేశ్యంతో ముగ్గురం కలిసి బయలుదేరామని సమాధానం ఇచ్చారు. వెంటనే పోలీసులు అదృశ్యమై దొరికిన విద్యార్థినులు శిరీష, రవళిక, వరలక్ష్మిలను ఉన్నతాధికారుల ముందు హాజరుపర్చి తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా.. అఅదృశ్యమైన ముగ్గురు బాలికలను ఒక్కరోజులోనే పోలీసులు తమ పిల్లలను అప్పగించడంతో తల్లిదండ్రులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఏర్గట్లలో ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలు

ఏర్గట్ల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలను నిర్వహించారు. అందులో భాగంగా తొర్తిపాఠశాలలో చదువుతున్న అక్షయ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి సాహితి సాధించారు. తృతియ బహుమతి ఏర్గట్ల పాఠశాలకు చెందిన విద్యార్థి సందీప్ సాధించారు. అలాగే ఉపన్యాసపోటీల్లో తొర్తి పాఠశాలకు చెందిన అక్షయ ప్రథమ, ఏర్గట్లకు చెందిన సందీప్ ద్వితియ, శ్రీనిధి తృతీయ బహుమతి సాధించగా ఎంఈవో ఆనంద్‌రావు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి, ఆయా పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి

ఆర్మూర్‌రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు అతీతంగా ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సర్వసమాజ్ నూతన అధ్యక్షుడు కొట్టాల సుమన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో అన్ని పార్టీలను కలుపుకొని వెళ్తామని, అభివృద్ధికి తనతో కలిసి రావాలన్నారు. పట్టణ అభివృద్ధిలో సర్వసమాజ్ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఆకుల రాజు, జాగిర్దార్ శ్రీనివాస్, సడాక్‌మోహన్, కంచెట్టి గంగా ధర్, కలిగోట్ గంగాధర్, చిట్టి శ్రీనివాస్, దొమకొండ రాజు, మగ్గిడి వెంకటేష్, గడ్డం సంజీవ్, దొడ్ల శ్రీనివాస్, సర్వసమాజ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సుమన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని మహిళ మృతి

ముప్కాల్, జనవరి3(ఆంధ్రజ్యోతి): బైక్, స్కూటి ఢీకొని బిమనోల్ల ప్రమీల(40) మహిళ మృతి చెందిన సంఘటన బాల్కొండ మండలం బస్సాపూర్ ఎక్స్‌రోడ్డులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి బిమనోల్ల మల్లయ్య భార్య ప్రమీలతో కలిసి బస్సాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద తెప్పతీయడానికి బైక్‌పై వెళ్తగా బుస్సాపూర్ ఎక్స్‌రోడ్ చేరుకొనే సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వస్తున్న మల్లయ్య బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మల్లయ్యకు తీవ్రగాయాలు కాగా, భార్య ప్రమీల తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అంబు లెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక అవగాహన సదస్సు

సాలూర,జనవరి3(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య సిబ్బందికి బోధన్ అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోధన్ అగ్నిమాపక శాఖ అధికారి గంగాదాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చాన్నారు. డ్రై కెమికల్ పౌడర్, లైఫ్ జాకెట్, లైఫ్ బాయ్ వంటి పరికరాలను ప్రమాదాల సమయాల్లో ఎలా ఉపయోగించాలో, ప్రమాదంలో గాయపడిన వారిని ఎలా సంరక్షించాలో తెలిపారు. ప్రమాద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, ఆందోళనకు గురి కావద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సాయికుమారి, వైద్య సిబ్బంది రోజా, విజయ, రమణ కుమార్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నేడు నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై సదస్సు

బోధన్‌రూరల్,జనవరి3(ఆంధ్రజ్యోతి): నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ అంశంపై శనివారం నిర్వహించనున్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి షుగర్ కేన్ కమిషన్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో రైతులతో ముఖాముఖి సమావేశం, రైతుల అభిప్రాయం కోసం సమావేశం ఏర్పాటు చేశారన్నారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరయు ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 1గంటలకు రైతులతో ముఖాముఖి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి రైతులందరు సకాలంలో హజరైన విజయవంతం చేయాలని కోరారు. చెరకు పంట చేస్తున్న రైతులు, చెరకు పంట సాగుకు ఆసక్తి ఉన్న రైతులతో చర్చ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దాము, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, సోసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, నాయకులు అల్లె రమేష్, సంజీవ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రెంజల్,జనవరి3(ఆంధ్రజ్యోతి): ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా పెగడాపల్లి నుండి సాటాపూర్ మీదుగా అక్రమంగా ఇసుక ట్రాక్టర్‌ను తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు. అనుమతి లేకుండా పెగడాపల్లి గ్రామం నుండి సాటాపూర్ వైపు వస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి పోలీస్ స్టేషన్‌కుతరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సాయన్న హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



సర్వేను పరిశీలిస్తున్న బోధన్ మున్సిపల్ కమిషనర్

బోధన్‌రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకూడదన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా పత్రాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు.

పాఠశాలలో రాష్ట్రీయ బాల్‌స్వస్త్ కార్యక్రమం

పెర్కిట్, జనవరి3(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని కమలానెహ్రూ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల్ స్వస్త్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సదాశివ్, డాక్టర్‌లు సంతోష్‌కుమార్, మమత, ఫార్మసిస్ట్ శ్రావణ్‌గౌడ్, ఏఎన్ఎం వినోద, తదితరులు పాల్గొన్నారు.

కూలీలందరికీ జీవనభృతి కల్పించాలి

డొంకేశ్వర్, జనవరి3(ఆంధ్రజ్యోతి): భూమిలేని వ్యవసాయ కూలీలు మూడు ఎకరాలు కలిగిన వ్యవసాయ భూమి కలిగిన వారందరిని కూలీలుగా గుర్తించి సంవత్సరానికి రూ.12వేలు జీవనభృతి ఇవ్వాలని అఖిల భారత ప్రగతీ శీల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కె.గంగాధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డొంకేశ్వర్ తహసీల్దార్ కార్యాలయంలో కూలీలతో కలిసి వినతిపత్రం అందజేశారు.

డబుల్ ట్రబుల్

● అసౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు ● నిర్మాణ పనులు పూర్తయి ఏళ్లు గడిచినా సౌకర్యాలు కల్పించని పరిస్థితి ● పట్టాలు ఇవ్వలేదని కలెక్టరేట్ వద్ద లబ్ధిదారుల ఆందోళన
● మరికొన్నిచోట్ల కరెంటు, నీటి సౌకర్యం లేక చాలామట్టుకు ఇళ్లలోకి రాలేకపోతున్న లబ్ధిదారులు
● ఇదే అదునుగా పేదల నుంచి డబ్బుల వసూళ్లకు తెరలేపిన పలువురు నాయకులు


పట్టాలు ఇవ్వాలని, సౌకర్యాలు కల్పించాలని నిరసన తెలుపుతున్న డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులు

కామారెడ్డిటౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి డివిజన్ పరిధిలో వందలాది డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయి. ఈ పనులు పూర్తయి ఐదేళ్లు గడిచినా ఇళ్ల కేటాయింపులు మాత్రం చేశారే తప్ప సౌకర్యాలు కల్పించడం మాత్రం మరిచారు. పలుచోట్ల శిథిల వస్థకు చేరిన ఇళ్లను లబ్ధిదారులకు అందించినప్పటికి ఇంతవరకు పట్టాలు అందించలేదు. అంతేకాకుండా వారికి ప్రాథమిక సౌకర్యాలైన విద్యుత్,నీటి సౌక ర్యాలను ఏర్పాటుచేయకపోవడంతో ఆ ఇళ్లలో ఉండేందుకు ప్రజలు వెను కాడుతున్నారు. నిర్మాణాలను, సౌకర్యాల కల్పించడంలో నత్తనడకన పనులు కొనసాగడంతో డబుల్ బెడ్‌రూం ఇండ్లలో పగులు రావడం, పెచ్చులు ఊడుతుండడం, ఆకతాయిలు కిటికీ అద్దాలను ధ్వంసం చేస్తుండడం, ఎలక్ట్రిషన్‌కు సంబంధించిన స్విచ్‌బోర్డులు, కరెంట్ తీగలను దొంగిలించుకెళ్లడంతో లబ్ధిదారులు పైన పటారం లోన లోటారం అనే చందంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్నాయని వాపోతున్నారు..

సౌకర్యాలు కల్పించాలని ఆందోళన

గతప్రభుత్వ హయాంలో ఏళ్లపాటు ఆగుతూ సాగుతూ డబుల్ ఇళ్ల నిర్మాణాలు కొనసాగాయి. అంతర్గత పనులు పూర్తికాకముందే హడావుడిగా లబ్ధిదారులను ఎంపిక చేసి అందించింది. కాని పట్టాలు మాత్రం అందించలేదు. కరెంటు, నీటి సౌకర్యం, నీటిసంపు, సెప్టిక్ ట్యాంక్ వంటి నిర్మాణ పనులు చాలాచోట్ల చేపట్టాల్సి ఉంది.అయితే జీ ప్లస్ భవనాల్లో రెండు పడకల గదులు, హాల్, వంటగది, అటాచ్ బాత్ రూమ్‌లతో సుందరంగా ఉన్నాయి. నగరాల్లో కనిపించే అపార్ట్‌మెంట్‌లకు ఏ మాత్రం తీసిపోకుండా వీటిని సిద్ధం చేశారు. పలుచోట్ల అంతర్గత రహదారులు మురుగు కాల్వల నిర్మాణాలు, ముఖ్యమైన తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పడి లబ్ధిదారులు ఉంటున్నప్పటికి రామేశ్వర్‌పల్లి, రాజీవ్‌నగర్, టేక్రియాల్, దేవునిపల్లి తదితర ప్రాంతాల్లో ఇంకా సౌకర్యాలు కల్పించాల్సి ఉంది.ఈ పనులు అసలు పూర్త వుతాయా లేదా అనే సందిగ్దంలో లబ్ధిదారులు ఉన్నారు.దీంతో పలుమార్లు స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఎలాంటి మార్పు రాకపోవడంతో శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ వద్ద రాజీవ్‌నగర్, రామేశ్వర్‌పల్లి, దేవునిపల్లి,టెక్రియాల్‌కుచెందిన డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు దాదా పు మూడు గంటలపాటు నిరసన తెలిపారు. అధికారులు తమకు న్యా యం చేసే వరకు కదిలేది లేదంటూ భీష్మించుకుని కూర్చోవడంతో సీఐరామన్ లబ్ధిదారులతో మాట్లాడారు. ఆర్‌డీఓ రంగనాథ్‌అక్కడికి చేరుకుని వారికి సముదాయించే ప్రయత్నం చేసి వారం పదిరోజులలో ప్రతి ఇంటికి సిబ్బంది వచ్చి పట్టాలకు కావాల్సిన వివరాలు సేకరిస్తారని హామీ ఇవ్వడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ఖాళీ ఉన్న ఇళ్లను ఇప్పిస్తామంటూ పలువురు చేతివాటం

జిల్లా కేంద్రంలోని ఆయా డబుల్ బెడ్ రూం వద్ద లబ్ధిదారుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు స్థానిక నాయకులు, ఇతర వ్యక్తులు డబ్బులను వెనుకేసుకునే పనిలో పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో రాజీవ్‌నగర్ కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద సరైన విద్యుత్ సౌకర్యాలు లేకపోవడంతో స్థానికంగా ఉన్న ఓ నాయకుడు ప్రత్యేకంగా కౌంటర్‌లు ఏర్పాటుచేసి ప్రతి లబ్ధిదారుడి వద్ద రూ.1000 నుంచి రూ.5 వేల వరకు వసూళ్లు చేసిన సం ఘటనలు ఉన్నాయి. తాను అధికారులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని, పట్టారానివారికి సైతం పట్టాలు ఇప్పించేలా చూస్తానని చెబుతూ డబ్బులు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు. అయితే చాలావరకు ఇంటి కిరాయిలు భరించలేక కేటాయించిన ఇళ్లలోకి వెళ్లగా మరికొందరు అయితే సౌకర్యాలు కల్పించేవరకు ఆ డబుల్ బెడ్‌రూం ఇళ్లలోకి వెళ్లకుండా వెచిచూసే ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న కొందరు స్థానికనాయకులు పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని తాళాలు ఉన్న ఇండ్లను ఇప్పిస్తామని అధికారులకు అందించాలని అందుకు తమకు ముడుపులు ఇవ్వాలని చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభించేనా!?

మద్నూర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు కోటి ఆశలు కొత్త లక్ష్యాలతో 2025లోకి అడుగు పెట్టారు. 2025లో తమ సమస్యలు పరిష్కారం కాగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేస్తున్నారు.

● పేదలకు నీడ దొరికేనా?

ఈ సంవత్సరంలో కనీసం ఇందిరమ్మ ఇళ్ళయిన దక్కాలని గూడులేని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇంటి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసి చివరికి నిరాశకు లోనయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ పథకం కింద ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దాంతో జిల్లాలోని 22 మండలాలు మూడు మున్సిపాలిటీలలో రెండు లక్షల 38 వేల 682 దరఖాస్తులు స్వీకరించింది. ప్రస్తుతం లబ్ధిదారుల ఎంపికకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది. సంక్రాంతి తరువాత ఇళ్ల మంజూరు ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. దీంతో నిలువ నీడ లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు పెట్టుకున్నారు. ఈ ఏడాదైనా తమకు ఇల్లు ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారు.

● రేషన్ కార్డులకు మోక్షం లభించేనా?

సంక్రాంతి తరువాత రేషన్ కార్డులు లేని వారందరికీ ఇస్తామని ప్రభుత్వం నమ్మకంగా చెబుతోంది. దీంతో ప్రజలు ఈ కొత్త సంవత్సరంలో తమ రేషన్ కార్డుల పరేషాన్ తొలగిపోయినట్టేనని భావిస్తున్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరం డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో తెల్ల రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించింది. జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు లక్షలకు పైగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయి. వాటి పరిశీలన ఎప్పుడు జరుగుతుందో ఎన్నాళ్లకు రేషన్ కార్డు వస్తుందోనని ఈ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

టీయూ పరిపాలన భవనం ముట్టడి

వీసీతో వాగ్వాదానికి దిగిన విద్యార్థులు

డిచ్‌పల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ముట్టడించారు. వర్సిటీలో 800మంది బాలికలకు ఒకే హాస్టల్ ఉండటంతో ఒక్కో గదిలో 8 నుంచి 10మంది ఇబ్బందులు పడుతున్నామని ఏబీవీపీ నాయకులు వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో వాగ్వాదానికి దిగారు. హాస్టల్ గదులు సరిపోక అవస్థలు పడుతున్నామని నూతన హాస్టల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. డిపార్టు మెంట్‌లో ల్యాబ్‌లను మెరుగుపర్చాలని 2వేల మందికి సరిపోయేలా ఆడిటోరియం నిర్మించాలని డిమాండ్ చేశారు. రిసోర్స్ ప్లేస్‌మెంట్ ఏర్పాటు చేయాలని ప్రొఫెషనల్ కోర్సు ఏర్పాటు చేయాలని వైఫై సౌకర్యంతో పాటు స్పోర్ట్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. బాలికలకు ఇద్దరు, బాలురకు ఇద్దరిని ఫిజికల్ డైరెక్టర్‌లను నియమించలన్నారు. జిమ్‌తో పాటు స్టడీ హాల్స్ , భద్రత కట్టుదిట్టం చేయాలని ఏబీవీపీ ప్రతినిధులు శివ, అమృత్ చారి, మోహన్, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, పావని, బాంధవ్య, అక్షయ్, అజయ్ లెనిన్ పాల్గొన్నారు.


పరిపాలన భవనంలో బైఠాయించిన విద్యార్థులు

టీయూలో ఉమెన్స్ టీచర్స్ డే

డిచ్‌పల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ కళాశాలలో ఉమెన్ సెల్ డైరెక్టర్ భ్రమరాంబిక ఉమెన్ టీచర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ ఆరతి మాట్లాడుతూ.. మహిళ విద్య ప్రాధన్యత పై సావిత్రి బాయి పూలే ఎంతో కృషి చేశారని తెలిపారు. డీన్ లావణ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని ఉమెన్ టీచర్స్ డే ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఖైసర్ మహమ్మద్, నందిని, స్రవంతి, శాంతబాయి, పార్వతి, రాజేశ్వరి, సమత, ఉమరాణి పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌లో ..

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ వర్సిటీ ఆధ్వర్యంలో బాలికల హాస్టల్‌లో శుక్రవారం సాయంత్రం పూలేకి నివాళ్లు అర్పించారు.


ఏడో బెటాలియన్ లో దీక్షాంత్ పోలీసుల ప్రతిజ్ఞ


గౌరవ వందనం స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ సీపీ సింధూ శర్మ

పోలీసులు ప్రజా సేవకు అంకితం కావాలి

శాంతిభద్రతల పట్ల ప్రత్యేక చొరవ చూపాలి

● విధి నిర్వహణలో ప్రలోభాలకు లొంగవద్దు
● సీపీ సింధూశర్మ

డిచ్‌పల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో పోలీసులు శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని చట్టం ముందు అందరూ సమానమేనని నిజామాబాద్ ఇన్‌చార్జ్ పోలీస్ కమిషనర్ సింధూ శర్మ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి ఏడో ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో ఎస్సీసీటీపీసీఎస్ (టీజీఎస్‌పీ) 2024 దీక్షాంత్ పరేడ్ (పాసింగ్ ఔట్ పరేడ్) నిర్వహించిన సందర్భంగా పోలీసుల గౌరవ వంద నం ఆమె స్వీకరించారు. 463 మంది శిక్షణ పూర్తి చేసుకున్న జవాన్లందరు రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనదని శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తతతో వ్యవహరించాలని ప్రజల్లో పోలీసులంటే గౌరవం పెరుగుతుందని విధి నిర్వహణలో ఏలాంటి ప్రలోభాలకు గురి కావద్దన్నారు. చట్టం ముందు అందరు మసమానమే అని కుల మత, ధనిక, బేధాలు లేకుండా విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలీస్ వ్యవస్థలో క్రమశిక్షణ పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజల మనోభావాలను భంగపర్చకుండా ప్రజల మన్ననలు పొందాలన్నారు. పనిచేసే వారంతా కూడా ప్రజా సేవకులుగా పని చేయాలని జీత భత్యాలు అన్ని ప్రజలు కట్టే పన్నుల రూపంలోనే వస్తాయని వాటినే ప్రభుత్వం పోలీసులకు జీతభత్యాల రూపంలో అందిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వర్తించి ప్రజలకు సేవ చేయలన్నారు. మానవ హక్కుల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనదన్నారు. మంచి నడవడితో పోలీసు ప్రతిష్ఠ పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని ఏడో బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌కు మంచి ప్రాముఖ్యత ఉందని ఆమె అభినందించారు. కమాండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఏడో పోలీస్ బెటాలియన్‌లో 2002 నుంచి ఇప్పటివరకు 14 పాసింగ్ ఔట్ పరే డ్‌లు జరిగయన్నారు. ఇందుకు గాను 9 నెలల శిక్షణ పాటు ఇండోర్, ఔట్ డోర్ శిక్షణ ఇచ్చి నిష్ణతులను తయారు చేసిన సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాం డెంట్‌లు సత్యనారాయణ, శరత్ కుమార్, ఆర్‌ఎస్సైలు పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బెస్ట్ ఫైరింగ్‌లో శివ కృష్ణ బెస్ట్ ఆల్ రౌండ ర్‌గా రవి, ఇండోర్ లో నవీన్ రెడ్డి, పరేడ్ కమాండర్‌గా నిరంజన్ రెడ్డి అవా ర్డులు అందుకున్నారు.

తల్లిదండ్రులతో కానిస్టేబుళ్ల హర్షం

శిక్షణలో 250 మంది ఇబ్రహీంపట్నంకు చెందిన వాళ్లే..

● మహేశ్ (ఇబ్రహీంపట్నం)

ఈ పోలీస్ శిక్షణలో నేను నిష్ణాతుడిగా ఎంపిక కావడంతో తల్లి లక్ష్మమ్మ, తండ్రి బాబాయ్య, ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్ వరకు చదివిన తాను పోలీస్ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో శిక్షణలో సఫలీ కృతుడినయ్యాను. ఇబ్రహీం పట్నంకు చెందిన వారే ఈ శిక్షణలో 250 మంది కానిస్టేబుళ్లు ఉండటంతో చాలా సంతోషం అని పించింది.

ఆల్‌రౌండర్‌గా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది

● రవి, (మహబూబ్‌నగర్)

9 నెలల కఠోర శిక్షణలో ఇండోర్ ఔట్‌డోర్ నిష్ణాతుడిగా ఎంపికైన నేను ఆల్ రౌండర్‌గా సీపీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. కానిస్టేబుల్ ఉద్యోగం పట్ల అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తా. బెటాలియన్‌కు గుర్తింపు తీసుకొస్తా.


రవి తల్లిదండ్రులతో సంతోషం వ్యక్తం చేస్తూ..

ప్రభుత్వ ఉద్యోగం అంటే ఇష్టం..

● సోమ్లా నాయక్ (దేవరకొండ, నల్గొండ)

తాను నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతానికి చెందిన వ్యక్తిని అయిన మూడు సార్లు కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసి చివరికి సాధించినందుకు సంతోషంగా ఉంది. బీటెక్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా చదివిన కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం గర్వంగా ఉంది.


రంజిత్ కుమార్

తల్లిదండ్రుల కోరిక నెరవేరింది..

● రంజిత్ (రంగారెడ్డి,ఇబ్రహీంపట్నం)

9 నెలల పాటు శిక్షణ నేర్చుకున్న తాను హవల్దార్‌గా ఎంపిక కావడం గర్వంగా ఉంది. తండ్రి జంగయ్య తల్లి రాణిల కోరిక మే రకు కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నించి విజయం సాధించా.


శిక్షణ పూర్తి చేసుకున్న సోమ్లా నాయక్


ఓపెన్ టాప్ జీపు నుంచి పరేడ్ పరిశీలిస్తున్న సీపీ


మాట్లాడుతున్న సీపీ సింధూశర్మ


కమాండెంట్ సత్యనారాయణ


పరేడ్‌లో జాతీయ జెండా, బెటాలియన్ జెండాతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సాత్విక, సావిత్రి ఎంపిక


ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నళిని

డిచ్‌పల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్ విద్యార్థులు సాత్వికి, సావిత్రిలు ఎంపికైనట్లు సుద్దపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నళిని శుక్రవారం తెలిపారు. గత నెల ఆర్మూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయిలో పోటీల్లో ప్రతిభ కనబర్చారని ఈ నెల 5 నుంచి 9 వరకు మహారాష్ట్రలోని జలగావ్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ జ్యోత్స్న తెలిపారు. విద్యార్థుల ఎంపికపై జిల్లా కార్యదర్శి నాగమణి, అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, గంగామోహన్, బేస్‌బాల్ అధ్యక్ష కార్యదర్శులు మధుసుదన్, వినోద్, వైస్ ప్రిన్సిపాళ్లు స్వప్న, వనిత, అకాడమీ కోచ్ మౌనిక పీఈటీ లత, పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి వార్షికోత్సవం

ముప్కాల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్‌లో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారికి అభిషేకము, హోమం, పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి రాజేందర్, భూమయ్య, సుఖిదాస్, నరేందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


ముప్కాల్‌లో లక్ష్మీనర్సింహస్వామి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జాతీయస్థాయి పోటీలకు ముచ్కూర్ విద్యార్థి ఎంపిక


విద్యార్థిని అశ్వినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

భీమ్‌గల్‌రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముచ్కూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ అండర్ -17 పోటీలకు దండు అశ్విని ఎంపికైనట్టు పాఠశాల హెచ్ఎం రమేష్ తెలిపారు. గత నెల ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో విద్యార్థిని దండు అశ్విని పాల్గొని జిల్లా జట్టులో కీలక పాత్ర పోషించింది. ఈనెల 5నుంచి 9వ తేదీ వరకు మహారాష్ట్రలోని బలగావ్ స్టేడియంలో జరిగే 68వ రాష్ట్రస్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అశ్వినిని, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాతను హెచ్ఎం రమేష్, అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సభ్యులు కొడిగెల శ్రీనివాస్ విద్యార్థిని అశ్వినికి రూ.3వేల నగదు బహుమతి అందజేసి సన్మానించారు.



హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, టీ పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ దయాకర్ గౌడ్ - నిజామాబాద్ అర్బన్



కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన ఏబీవీపీ నాయకులు

ఏబీవీపీ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

● విద్యార్థి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): గురుకుల విద్యార్థుల కోసం ఏబీవీపీ నాయకులు తలపెట్టిన మహాధర్నా ఉద్రిక్తతకు దారి తీసింది. కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద గురుకుల విద్యార్థుల కోసం ఏబీవీపీ నాయకులు మహాధర్నాకు పిలుపునిచ్చారు. ర్యాలీగా కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో కలిసి బైఠాయించారు. దీంతో విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందూరు విభాగ్ కన్వీనర్ శశిధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద బడుగు బలహీన మధ్యతరగతి విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో 51 మంది ఫుడ్‌పాయిజన్, యాజమాన్యాల వేధింపులతో చనిపోయారని అన్నారు. 12 నెలల్లో ప్రభుత్వ వసతిగృహాల్లో 501 మంది విద్యార్థులు చనిపోయారని 3వేల మంది విద్యార్థులు ఫుడ్‌పాయిజన్ బారిన పడ్డారని అన్నారు. హాస్టల్ వార్డెన్‌ల వేధింపుల వల్ల విద్యార్థులు చనిపోతున్నారని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్రను వీడి గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సంజయ్, కునాల్, దుర్గాదాస్, మహేష్, సూర్య పాల్గొన్నారు.

కమిషనర్ విదేశాలకు వెళ్లడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం : సీపీఐ

సుభాష్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీలు సమ్మె చేస్తుంటే కమిషనర్ విదేశాలకు వెళ్లడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం మూడో రోజు హమాలీల సమ్మె శిబిరంలో మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్లను అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడానికి నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేనటువంటి పరిస్థితుల్లో 13 నెలలుగా కార్మికులకు రేట్లు పెంచకుండా ఉండటం అంటే ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. డిసెంబర్ 18వ తేదీన కార్మికులు సమ్మెకు వెళ్తామని నోటీసులు ఇచ్చిన అనంతరం జీవో ఇస్తామని చెప్పి సమ్మె విరమణకు చర్యలు తీసుకోకుండా కమిషనర్ విదేశాలకు వెళ్లడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి దేవేందర్, రేషన్ డీలర్ల సంఘం నాయకులు గంగాకిషన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రఘురాం నాయక్, ఇన్సాఫ్, రాజమల్లు, పార్థసారధి, రాజేందర్, కిరణ్‌కుమార్, ప్రవీణ్, నాగరాజు, వాజిద్, చంద్రమ్మ, సాయిలు పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు



దుబ్బాక గ్రామంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

ధర్పల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుబ్బాక గ్రామంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి వ్యవసాయ గిడ్డంగి వద్ద పట్టాపుస్తకాలు చేతబట్టి చలిని సైతం లెక్కచేయకుండా రైతులు బారులు తీరారు. ఒకవైపు అధికారులు యూరియా కొరత లేదంటూనే మరోవైపు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ప్రస్తుతం యూరియా రైతులకు అత్యవసరం కావడంతో చేసేదిలేక నానా తంటాలు పడుతున్నారు. ప్రైవేటు దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. మండలంలో యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు అవసరం మేరకే యూరియా తీసుకోవాలని అధికంగా తీసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉందని రైతులు దీన్ని దృష్టిలో పెట్టుకొని యూరియాను తీసుకెళ్లాలని సూచించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నిజామాబాద్ అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): భారత దేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పలు ఉపాధ్యాయ సంఘాలు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని సుభాష్‌నగర్, ఐటిఐ కళాశాలలోగల సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఐటిఐలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జయసింహాగౌడ్, జిల్లా అధ్యక్షుడు నిత్యానందం, నగర అధ్యక్షుడు ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నాగరాజు, సత్యనారాయణ, చంద్రకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై రైతులకు శిక్షణ

నిజామాబాద్ అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతులకు ఎన్‌పీఎస్ ఎస్ మొబైల్ అప్లికేషన్ శిక్షణ కార్యక్రమం సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్టిజ్ మేనేజ్మెంట్ సెంటర్ హైదరాబాద్ ద్వారా శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణలో తెగుళ్ల నివారణ దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై పట్టింపేదీ?

(ఐదో పేజీ తరువాయి)

సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది ఉన్నా.. నీటి సమస్య ఎక్కువగా ఉంది. డిప్యూటేషన్‌పై మెడికల్ ఆఫీసర్‌ను నియమించడం వల్ల అక్కడి ఆసుపత్రిలో చూసిన తర్వాత ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలను అందిస్తున్నారు.

పోతంగల్ పీహెచ్‌సీ పరిధిలో 11 సబ్‌సెంటర్లు ఉండగా మొదటి, రెండవ ఏఎన్‌ఎంలు 22 మంది ఉండాల్సి ఉంది. వీరిలో ప్రస్తుతం 11 మంది పని చేస్తుండగా 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పీహెచ్‌సీ పరిధిలో కాంట్రాక్టు పద్ధతిలో ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, డాటాఎంట్రీ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. డెలివరీ కేసులు తక్కువగా నమోదు అవుతున్నా మిగతా సేవలను ఉన్న సిబ్బందితోనే అందిస్తున్నారు.

రేంజల్ పిహెచ్‌సీ పరిధిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండగా ఒకరిని డిప్యూటేషన్‌పై ఎడపల్లికి పంపించారు. ఆయుష్ మెడికల్ అధికారి డిప్యూటేషన్‌పై హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు. ఈ పీహెచ్‌సీ పరిధిలో 8 సబ్ సెంటర్లు ఉండగా రెగ్యులర్ ఏఎన్‌ఎంలు ముగ్గురు పనిచేస్తుండగా 10 మంది ఏఎన్‌ఎంలు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్నారు. 3 సబ్ సెంటర్లు ఏఎన్‌ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

డొంకేశ్వర్ పీహెచ్‌సీ పరిధిలో సీజనల్ వ్యాధులకు సంబంధించి మందుల కొరత ఉంది. సిబ్బందికి సరిపడా రూములు లేవు. పది మంది ఏఎన్‌ఎంలు అవసరం ఉండగా ఆరుగురు మాత్రమే పనిచేస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రూములు లేక ఆపరేషన్ థియేటర్‌ను స్టోర్ రూమ్‌గా ఉపయోగిస్తున్నారు.

ఇందల్వాయి పీహెచ్‌సీ పరిధిలో డిప్యూటేషన్‌పై డాక్టర్ పనిచేస్తుండగా సిబ్బంది నిర్ణీత సమయపాలన పాటిస్తూ సేవలను అందిస్తున్నారు. రెగ్యులర్‌గా 16 మంది ఏఎన్‌ఎంలు ఉండాల్సి ఉండగా 8 మందే ఉన్నారు. హెల్త్ వర్కర్లు కూడా ఆరుగురు ఉండాల్సి ఉండగా ఒకరు పనిచేస్తున్నారు.

ఎడపల్లి పీహెచ్‌సీ పరిధిలో సిబ్బంది ఉన్నా.. సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10.30 తర్వాతనే విధులకు హాజరవుతున్నారు. సాయంత్రం 4గంటల వరకు ఉండాల్సిన సిబ్బంది ముందుగానే వెళ్తున్నారు. సమయపాలన లేకపోవడం వల్ల కొంత మంది రోగులు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్తున్నారు.

మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ల కొరత ఎక్కువగానే ఉంది. ఆరుగురు డాక్టర్లకు ఒకరే పనిచేస్తున్నారు. మరో ఇద్దరు డాక్టర్లు డిప్యూటేషన్‌లో ఉన్నారు. మూడు డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆరుగురు స్టాఫ్‌నర్సులు ఉండాల్సి ఉండగా ముగ్గురు మాత్రమే ఉన్నారు. మూడు ఖాళీలు ఉన్నాయి. ల్యాబ్ టెక్నీషియన్‌తో పాటు ఫార్మసిస్టు పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి.

భీంగల్‌లోని పీహెచ్‌సీలో సిబ్బంది కొరత కూడా ఎక్కువగా ఉంది. ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒకరే పనిచేస్తున్నారు. ముగ్గురు నర్సులకు ఒకరే ఉన్నారు. ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్ ఖాళీలు కూడా ఉన్నాయి. ఇతర సిబ్బంది ఖాళీలు కూడా ఎక్కువగా ఉన్నాయి.

భీంగల్ మండలం ముచ్కూర్ పీహెచ్‌సీ పరిధిలో సిబ్బంది ఉన్నా సమయపాలన పాటించలేదు. సిబ్బంది శుక్రవారం 11.30 గంటల తర్వాతనే విధుల్లోకి హాజరయ్యారు. కొంత సిబ్బంది సెలవుల్లో ఉండగా వచ్చిన రోగులకు ఉన్నవారితో సేవలను అందించారు.

కమ్మర్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలో సిబ్బంది కొరత ఉంది. ఏఎన్‌ఎంలతో పాటు ఇతర సిబ్బంది ఖాళీలు ఉండటంతో భర్తీ చేయాలని కోరుతున్నారు. ఈ ఆసుపత్రి పరిధిలో సిబ్బంది సమయపాలన పాటిస్తున్నా ఖాళీలు ఉండటం వల్ల రోగులు కొంత ఇబ్బందులు పడుతున్నారు.

నందిపేట పీహెచ్‌సీ పరిధిలో సిబ్బంది ఉన్నా ఇబ్బందులు తప్పడం లేదు. స్థానికంగా ఎక్కువ మంది ఉండకపోవడం వల్ల సమయపాలన పాటించడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విధులకు హాజరవుతున్నారు. ఉదయం వచ్చే రోగులు వైద్యులు, సిబ్బంది కోసం ఎదురుచూసి ఇతర ఆసుపత్రులకు వెళ్తున్నారు.

ఆర్మూర్‌లోని అర్బన్ పీహెచ్‌సీ సొంత భవనం లేదు. వైద్యురాలు డిప్యూటేషన్‌లో పనిచేస్తుండగా సూపర్‌వైజర్, ల్యాబ్‌టెక్నీషియన్‌ల ఖాళీలు ఉన్నాయి. ఉన్న సిబ్బందితోనే వైద్య సేవలను అందిస్తున్నారు.

వేల్పూర్ పీహెచ్‌సీ పరిధిలో అన్ని సమస్యలే ఉన్నాయి. మెడికల్ ఆఫీసర్ నుంచి కీలకమైన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇన్‌చార్జిలతోనే వైద్య సేవలను అందిస్తున్నారు. డాక్టర్, ఆరోగ్య పర్యవేక్షకులు, అటెండర్‌తో పాటు ఇతరపోస్టులు ఖాళీగా ఉన్నాయి.

వైద్యులు అందుబాటులో ఉంటున్నారు..

: చంద్రకళ, గౌతంనగర్

పీహెచ్‌సీ పరిధిలో ఉదయం పూట వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. సీజనల్ వ్యాధులకు కావాల్సిన మందులను అందిస్తున్నారు. ప్రత్యేకమైన వ్యాధులు వస్తే జిల్లా కేంద్ర ఆసుపత్రికి పంపిస్తున్నారు. రక్త నమూనాలకు కూడా సేకరిస్తున్నారు.

మందులు నెలనెలా ఇస్తున్నారు..

గంగాధర్, చంద్రశేఖర్ కాలనీ

ఈ ఆసుపత్రిలో సాధారణ జ్వరాలతో పాటు బీపీ, షుగర్‌కు మందులు ఇస్తున్నారు. ప్రతినెలా ఇక్కడికి వచ్చి మందులను తీసుకుంటున్నాము. పూర్తిస్థాయిలో సిబ్బంది సీజనల్ వ్యాధులకు వైద్య సేవలను అందిస్తున్నారు. జ్వరాల తీవ్రత పెరిగితే ఇతర ఆసుపత్రులకు పంపిస్తున్నారు.

ఉన్న సిబ్బందితో వైద్య సేవలు అందిస్తున్నాం..

రాజశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

జిల్లాలో ఉన్న సిబ్బందితోనే వైద్య సేవలు అందిస్తున్నాం. డాక్టర్లు, ఇతర సిబ్బంది లేనిచోట డిప్యూటేషన్‌పై నియమించి రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నాం. మందులు అన్ని అందుబాటులో ఉంచాం. రోగులకు ఇబ్బం దులు లేకుండా రక్త నమూనాలను సేకరించి వ్యాధులను గుర్తించడంతో పాటు అన్ని రకాల సేవలు అందే విధంగా చూస్తున్నాం.

జిల్లాలో ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి

సుభాష్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు సావిత్రీబాయి పూలే సేవలను కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో బీఆర్ఎస్ కార్యాలయం లో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్, నగర అధ్యక్షుడు సిర్పరాజు, డి.రమణ, అంజయ్య, రాజు, యెండల ప్రసాద్, సంతోష్, శంకర్, మహేష్, పాల్గొన్నారు. అలాగే చదువుల తల్లి సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బనిలత అన్నారు. జిల్లా కేంద్రంలోని పూలే అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు, బిఎల్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ శ్రీమాన్, పద్మిని, చంద్రగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

మహిళా సాధికారత, సామాజిక న్యాయం సాధించడమే సావిత్రిబాయి పూలేకు నిజమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలోగల సావిత్రిబాయి పూలే విగ్రహానికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిద్ధివెంకట్రాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, వెంకటేశ్, శంకర్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, నన్నేసాబ్, కొండ గంగాధర్, విఘ్నేష్ పాల్గొన్నారు.

సిరికొండ: సావిత్రీబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. గడ్కోల్ హైస్కూల్లో కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను ఎంఈవో రాములు సన్మానించారు. సిరికొండ మోడల్ స్కూల్లో, సత్యాశోధక్ పాఠశాల మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు.

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే 174వ జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను విద్యార్థులు, వీడీసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, కిరణ్, భూమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో...

నిజామాబాద్ అర్బన్: నగరంలోని మెడికల్ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రిన్సిపల్ శివప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సైదా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రవీనాపాల్, గాయత్రీ, స్వాతిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కిశోర్‌కుమార్, అధ్యాపకులు నాగమోహన్, తిరుపతిరావు, ఏడి సుదర్శన్, సూపరింటెండెంట్ నాగరాజు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల ఆధ్వర్యంలో..

నిజామాబాద్ అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు శుక్రవారం 28వ రోజు సమ్మెలో భాగంగా సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ పాల్గొన్నారు. భాస్కర్, జిల్లా నాయకులు శంకర్‌గౌడ్, నూర్జహాన్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సుహాసిని, తదితరులు సమ్మెకు సంఘీభావం తెలిపారు.

టీడీపీ ఆధ్వర్యంలో ..

సుభాష్‌నగర్: సావిత్రీబాయి పూలే మహిళల కోసం చేసిన పోరాటం జీవమనుగడ ఉన్నంత వరకు మర్చిపోలేనిదని టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదాగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, అంబిక సత్యనారాయణ, బొబ్బ నర్సింహారావు, శంకర్, లవంగరాజు, విష్ణు, బాలాజీగౌడ్, రాజేశ్వర్, గోపి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సావిత్రీబాయి పూలే అని బీసీ కుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు దాత్రిక రతన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దాత్రిక రతన్, ప్రవీణ్, రాజన్న, సంతోష్, గణేష్, మురళి, భాస్కర్, సత్యనారాయణ, లింగం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మహిళా పురస్కారం అందజేత

నిజామాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ, బీసీ మహిళా సంక్షేమ సంఘం ద్వారా ప్రతీ సంవత్సరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇచ్చే మహిళా ప్రతిభా పురస్కారాన్ని జిల్లాకు చెందిన కరిపె విజయలక్ష్మి సామాజిక సేవా కార్యక్రమాలకు గాను అందుకున్నారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా అవార్డును రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంజరి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌లు అందజేశారు. ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు భార్గవికి సైతం అవార్డును అందజేశారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ..

నిజామాబాద్ కల్చరల్: జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ తారకం, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సిరికొండ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు రామకృష్ణ కోరారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటల కాలం ముగిసినా రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం అందించడంలో మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కూలీలందరికీ జీవన భృతి చెల్లించాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దామోదర్, రమేష్ కిషోర్, అనీస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

'తండా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు'

సిరికొండ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) దశాబ్దాలుగా యాభై కుటుంబాలు నివసిస్తున్న తండా భూమిని అదే తండాకు చెందిన కొందరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాలవత్ శివాజీ ఆరోపించారు. శుక్రవారం తండా వాసులతో కలిసి ఆయన మాట్లాడారు. మండలంలోని జంగిలోడి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చింతల్ తండాకు చెందిన గిరిజనులకు తెలియకుండానే మాజీ సర్పంచ్ భర్త, మరికొందరు కలిసి ప్రజలు నివాసముంటున్న మూడెకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడాన్ని తప్పుబట్టారు. సర్వేనెంబర్ 306లో గల మూడెకరాల భూమిలో యాభై కుటుంబాలు దశాబ్దకాలంగా జీవిస్తున్నారని ఆయన చెప్పారు. తండాలో గత ప్రభుత్వాల హాయంలో ప్రభుత్వ నిధులతో ఇళ్ల కూడా నిర్మించుకున్నారని, గ్రామ పంచాయతీకి ఇంటి పన్నులు సైతం చెల్లిస్తున్నారని శివాజీ తెలిపారు. రెవెన్యూ అధికారులు కనీసం విచారణ చేయకుండా కొందరి పేరిట రిజిస్ట్రేషన్ చేయడం బాధాకరం అని ఆయన అన్నారు. ఈ విషయంపై పోలీసు ఉన్నాతాధికారులు, కలెక్టర్ ఫిర్యాదు చేస్తున్నట్లు శివాజీ తెలిపారు. ఇందులో మాలవత్ విఠల్, గణేష్, శంకర్, బీమ్‌రావు, రాజు ఉన్నారు.

పట్టా భూమినే రిజిస్ట్రేషన్ చేశాం : తహసీల్దార్

చింతల్ తండాకు చెందిన పట్టా భూమినే రిజిస్ట్రేషన్ చేశామని తహసీల్దార్ రవీందర్‌రావు తెలిపారు. చాలా గ్రామాలు, కాలనీల్లో ఇలాగే ఉందన్నారు. అలాంటి భూములను గుర్తించి నాలా కన్వర్షన్ చేయిస్తామని తహసీల్దార్ చెప్పారు. చింతల్ తండాకు చెందిన భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తామని తహసీల్దార్ చెప్పారు.

7న కాంగ్రెస్ పార్లమెంట్ స్థాయి విస్తృతస్థాయి సమావేశం

నిజామాబాద్ అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 7న కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. 7వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు డిచ్‌పల్లి కెఎస్ఆర్ గార్డెన్‌లో పార్లమెంట్ స్థాయి విస్తృతస్థాయి సమావేశానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీప్‌దాస్ మున్షి, మంత్రి జూపల్లి కృష్ణారావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, కార్పొరేషన్ చైర్మన్‌లు, పిసిసి డెలిగేట్‌లు, డిసిసి డెలిగేట్‌లు, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

దాతల సహకారంతో వాటర్ ట్యాంక్ నిర్మాణం

ఇందల్వాయి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లవెల్లి గ్రామంలో జైశ్రీరాం టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం ఏర్పాటు చేశారు. గ్రామంలోగల శివాలయం ముందు, శివాలయానికి వచ్చే భక్తులు, మార్కెట్‌కు వచ్చే గ్రామ ప్రజల సౌకర్యార్థం తాగునీటి వసతిని కల్పించామన్నారు. మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు ఎంతో కృషి చేశారని అన్నారు. గ్రామ విడిసి పెద్దలకు జైశ్రీరాం టీమ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరాం టీమ్ సభ్యులు కన్నెచిన్ని, వీడీసీ అధ్యక్షుడు ఒడ్డె వెంకట్, క్యాషియర్ శశిధర్‌రెడ్డి, నారాయణ, గ్రామస్తులు రఘుపతిరెడ్డి, నీరడి గంగాధర్, అంజిమేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇందల్వాయి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు 2లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామంలోని దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతీ లబ్ధిదారుడు మెరుగైన చికిత్స పొందాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నారని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ఇమ్మడి సాయిలు, మాజీ ఎంపీటీసీ లక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షుడు నవీన్‌చౌదరి, నర్సయ్య పాల్గొన్నారు.



చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.160	రూ.275	రూ. 295
వెన్‌కాబ్(కిలో)	: రూ.165	రూ.280	రూ. 300





బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.80000	రూ.73800	రూ.925

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : పుష్ప-2 (10.20, 2.45)
: మార్కో (7.10)
: ముఫాసా (ఇంగ్లీష్ 3డి) (10.15)
స్క్రీన్-2 : ముఫాసా (తెలుగు 3డి) (11.00, 1.50, 4.40, 7.30)
: పుష్ప-2 (10.20)
స్క్రీన్-3 : మార్కో (11.05) : పుష్ప-2 (హింది) (2.10) : పుష్ప-2 (తెలుగు) (6.15)
: బేబిజాన్ (హిందీ) (10.40)
స్క్రీన్-4 : కార్వాన్ ది హంటర్ (ఇంగ్లీష్) (11.00, 5.00)
: మార్కో (1.55, 10.50) : కార్వాన్ ది హంటర్ (తెలుగు) (7.55)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మ్యాక్స్ (10.25, 1.20, 10.30)
: మార్కో (4.10)
: పుష్ప-2 (7.00)
స్క్రీన్-2 : ముఫాసా (11.00)
: రఘువరన్ బీటెక్ (1.15)
: పుష్ప-2 (3.50)
: మార్కో (7.45, 10.30)
స్క్రీన్-3 : పుష్ప-2 (1.10, 10.00)
: ముఫాసా (తెలుగు 3డి) (5.00, 7.30)

దేవి : మార్కో (11.00, 2.00, 6.00, 9.00)
నటరాజ్ : మ్యాక్స్ (2.00, 9.00)
: కార్వాన్ ది హంటర్ (11.00, 6.00)
విజయ్ : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహల్: యుఐ (11.00, 2.00, 6.00, 9.00)

- నిజామాబాద్ అర్బన్